బీజేపీ బలోపేతంలో మోర్చాల పాత్ర కీలకం



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

కాచిగూడ: బీజేపీని మరింత బలోపేతం చెయ్యడంలో అనుబంధ మోర్చాల పాత్ర కీలకమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. బుధవారం బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయా మోర్చాల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. పార్టీలోకి కొత్తవారిని తీసుకురావడమే లక్ష్యంగా మోర్చాలు పనిచేయాలని సూచించారు. బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ మోర్చాలను బూత్‌స్థాయిలో మరింత పటిష్టం చేయాలని కోరారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు అన్ని మోర్చాల నాయకులు మరింత కష్టపడి పనిచేయాలన్నారు. బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.గౌతంరావు, చింతల రాంచంద్రారెడ్డి, శ్యామ్‌సుందర్, రాజశేఖర్ రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, అజయ్, పూస రాజు, వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాలల పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి



స్వచ్ఛంద సంస్థల సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: రాష్ట్రంలో బాలల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్ఆర్‌డీ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ ఎస్.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సొసైటీ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ ఎస్ఆర్‌డీ, రెయిన్‌బో ఫౌండేషన్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో బాలల పరిరక్షణపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ బాలల పరిరక్షణ కోసం అనేక బస్తీల్లో వివిధ కమిటీలను వేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. బాలలపై జరుగుతున్న అకృత్యాలు, హింసలను చట్టపరంగా ఎదుర్కోవాలని పిల్లలు ఆనందంగా ఉండేలా చూడాలన్నారు. ప్రభుత్వ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు ఎం.ఎస్.ప్రమోద మాట్లాడుతూ బస్తీల్లో ఎక్కడ బాల్యవివాహాలు జరగకుండా అడ్డుకోవాలని సూచించారు. బాల కార్మికులు లేకుండా, పిల్లలపై వేధింపులు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంవీ ఫౌండేషన్ ప్రతినిధి రాజేంద్రప్రసాద్, శైలజ, మల్లేష్, సునంద, పృథ్వీ, క్రాంతికిషోర్, ఆర్.పార్వతి, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

సుశీలమ్మ సేవలు ఆదర్శప్రాయం



సుశీలమ్మ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, ముఠా జైసింహ

ముషీరాబాద్: ఆధ్యాత్మిక, సామాజిక రంగాలలో తలారీ సుశీలమ్మ అందించిన సేవలు మరువలేనివని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ కొనియాడారు. బుధవారం ముషీరాబాద్ డివిజన్ పార్సిగుట్ట వద్ద గల ఎస్ఎల్ఎంఎస్ హాల్‌లో శ్రీహరిహర పుత్ర అయ్యప్పస్వామి సేవా సంఘం ఆధ్వర్యంలో దివంగత తలారి సుశీలమ్మ సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్, కార్పొరేటర్ సుప్రియానవీన్‌గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి ఎడ్ల హరిబాబుయాదవ్, బీఆర్ఎస్ గ్రేటర్ హైదరాబాద్ యువజన నేత ముఠా జైసింహ, పార్టీ సీనియర్ నాయకుడు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావులు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వినోద్‌కుమార్, తలారీ శ్రీకాంత్‌ముదిరాజ్, బీఆర్ఎస్ నేతలు డి.శివముదిరాజ్, పూస గోరఖ్‌నాథ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఆకుల అరుణ్‌కుమార్, గాంధీనగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రాకేష్, అస్లాం, భాస్కర్, నరేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

‘గిరిజన వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి’



రాసూనాయక్ వర్ధంతి సభలో నివాళులు అర్పిస్తున్న దృశ్యం

సుందరయ్య విజ్ఞానకేంద్రం: రాసూనాయక్ స్ఫూర్తితో గిరిజన వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని సేవాలాల్ సేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్యా సంజీవ్‌నాయక్ పిలుపునిచ్చారు. బుధవారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో రాసూనాయక్ 74వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సంజీవ్‌నాయక్ మాట్లాడుతూ రాజ్యాంగంలోని గిరిజన హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ భంగ్యా భూక్యా మాట్లాడుతూ భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటం దేశానికి ఆదర్శమన్నారు. గిరిజన సంఘం ప్రధానకార్యదర్శి ఆర్.శ్రీరామ్‌నాయక్ మాట్లాడుతూ గిరిజనుల హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గిరిజన సంఘం అధ్యక్షుడు ధర్మానాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాందాస్‌నాయక్, రాజునాయక్, ప్రొఫెసర్ శంకర్, రాజేష్‌నాయక్, అశోక్ రాథోడ్, కళ్యాణ్ పాల్గొన్నారు.

రక్తదానంతో ఆపన్నుల ప్రాణాల్ని కాపాడాలి

పైడి రాకేష్‌రెడ్డి ఫౌండేషన్ డైరెక్టర్ సుచరితరెడ్డి



బాగ్‌లింగంపల్లిలోని ఆసుపత్రిలో రక్తదానం చేస్తున్న యువకులు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: రక్తదానం చేసి ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలని పైడి రాకేష్‌రెడ్డి(పీఆర్ఆర్) ఫౌండేషన్ డైరెక్టర్ సుచరితరెడ్డి యువతకు పిలుపునిచ్చారు. ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకొని బుధవారం బాగ్‌లింగంపల్లిలోని గ్రూప్స్ ఆఫ్ నైన్ స్టార్, జీజీ చారిటీ హాస్పిటల్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. సుచరితరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ తన తండ్రి పీఆర్ఆర్ ఆశయాల మేరకు ఒక్క రూపాయికే కార్పొరేట్ ఓపీ వైద్యాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. పాలిటెక్నిక్ శిక్షణ పొందుతున్న పేద విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్, వికలాంగులకు ట్రై సైకిల్, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ట్యాబుల పంపిణీ, యువతకు ఉపాధి కల్పిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో జీజీ చారిటీ ఆసుపత్రి చైర్మన్ గంగాధర్ గుప్తా, పీఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు శ్రేష్టి, సురేష్, శివకుమార్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్ల సమస్యలను విస్మరించిన ప్రభుత్వం

బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబుయాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న రాంబాబుయాదవ్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ఆటోడ్రైవర్ల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, వారి ఆత్మహత్యలను ఆపకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని భారత్ రాష్ట్ర ట్రేడ్ యూనియన్(బీఆర్‌టీయూ) రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబు యాదవ్, ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య, కనీస వేతనాల సలహామండలి పూర్వ చైర్మన్ పి.నారాయణ హెచ్చరించారు. బుధవారం బాగ్‌లింగంపల్లిలోని బీఆర్‌టీయూ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 18న రమేష్ అనే ఆటో డ్రైవర్ మలక్‌పేట్‌లో ఆత్మహత్య చేసుకున్నారని, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్రవ్యాప్తంగా 40 మంది మరణించారని, ఉచిత బస్సుల వల్ల ఆటోడ్రైవర్లకు వ్యాపారం తగ్గిపోయిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని ఆటోడ్రైవర్ల ఆకలిచావులు ఆపాల్సిన అవసరం ఉందన్నారు. ఆటోడ్రైవర్ల కుటుంబాలకు నెలకు కనీసం రూ.15 వేల ఇవ్వాలని కోరారు.



ఫాల్గుణి మేళా.. కనువిందు ఇలా!

కాచిగూడ పరిసరాల్లో ఎటు చూసినా ఫాల్గుణి మేళా కోలాహలం.. యువత నృత్యాల సందడి.. చేతుల్లో రంగుల జెండాల రెపరెపలు.. పూల రథాలలో రాధాకృష్ణుల విగ్రహాల కనువిందు.. కాచిగూడ రైల్వే స్టేషన్ ఎదురుగా గల వీరన్నగుట్ట శ్యామ్‌మందిర్‌లో బుధవారం నిర్వహించిన ఫాల్గుణ మేళా వేడుకలు చూపరులకు కనువిందు చేశాయి. ఈ సందర్భంగా మలక్‌పేట, చార్మినార్, గుల్జార్ హౌస్, అఫ్జల్‌గంజ్, నాచారం, బేగంబజార్, కాలికమాన్, గగన్ పహాడ్, మౌలాలీ, నాచారం, బహదూర్‌పుర, తదితర ప్రాంతాల నుంచి ×నిషాన్׳శోభాయాత్రలు తరలివచ్చాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు తరలివచ్చిన భక్తులతో శ్యామ్ మందిర్‌లో ఆద్యాంతం ఆధ్యాత్మికత వెల్లివిరిసింది. – కాచిగూడ





సూర్యప్రకాశ్‌కు పీహెచ్‌డీ



కాచిగూడ: హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం ఎస్.సూర్యప్రకాశ్‌కు పీహెచ్‌డీ పట్టా ప్రదానం చేసినట్లు యూనివర్సిటీ ఒక ప్రకటనలో తెలిపింది. ‘సర్వీస్ క్వాలిటీ ఇన్ ఇన్సూరెన్స్ సెక్టార్ – ఏ స్టడీ విత్ రిఫరెన్స్ టు సెలెక్ట్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీస్ ఇన్ తెలంగాణ’అనే అంశంపై పరిశోధన పత్రం సమర్పించినందుకు ఆయనకు పీహెచ్‌డీ పట్టా ప్రదానం చేసినట్లు పేర్కొంది. ఫ్యాకల్టీ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ డీన్ ప్రొఫెసర్ ఐ.ఆనంద్ పవార్ పర్యవేక్షణలో ఈ పరిశోధనాపత్రాన్ని సమర్పించారు.

నవలారచనలో సిద్ధహస్తుడు బాపిరాజు



బాపిరాజు సంస్మరణసభలో ఇనాక్

చిక్కడపల్లి: అడివి బాపిరాజు వాస్తవిక దృష్టితో నవలారచనలు చేయడంలో సిద్ధహస్తుడని శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. త్యాగరాయగానసభ నిర్వహణలో కళాసుబ్బారావు కళావేదికలో రచయిత, కళాకారుడు, స్వాతంత్య్ర సమరయోధుడు అడివి బాపిరాజు యాదిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బాపిరాజు విభిన్న రంగాలలో నిష్ణాతుడని, ఒక వ్యక్తిలో భిన్న కళాప్రక్రియలు ఉండటం అరుదైన విషయమన్నారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ప్రముఖులు కేవీ రావు, ఎస్పీ రామ్, తోట శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

యువకుడి అదృశ్యం

నల్లకుంట: స్వగ్రామానికని బయలుదేరిన ఓ యువకుడు అదృశ్యమైన సంఘటన నల్లకుంట పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగుచూసింది. ఎస్సై ఎ.కృష్ణ తెలిపిన వివరాలు... ఏపీలోని కర్నూలు నగరంలో ఉన్న సంతోష్‌నగర్‌కు చెందిన గుణికిరాళ్ల రాము(20) జీవనోపాధి కోసం ఆరునెలల క్రితం హైదరాబాద్ వచ్చాడు. ఓ హీరోహోండా షోరూమ్‌లో పనిచేస్తూ అడిక్‌మెట్ దయానంద్‌నగర్‌లోని సోదరుడు అనిల్ వద్ద ఉంటున్నాడు. ఈ నెల 11న ఉదయం స్వగ్రామానికి వెళుతున్నానని సోదరుడితో చెప్పి రాము బయలుదేరాడు. తర్వాత కుటుంబ సభ్యులకు అనిల్ ఫోన్‌చేసి విచారించగా రాము అక్కడికి వెళ్లలేదని చెప్పారు. ఎక్కడ వెతికినా ఆచూకీ లభించలేదు. ఫోన్ చేసినా స్పందించలేదు. దీంతో తమ సోదరుడు కనిపించడంలేదంటూ అనిల్ మంగళవారం సాయంత్రం నల్లకుంట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

హుండీ@ రూ.1,12,953

చిక్కడపల్లి: చిక్కడపల్లిలోని వివేక్‌నగర్ ఆంజనేయస్వామి దేవాలయం హుండీ లెక్కింపు బుధవారం జరిగింది. భక్తులు నెలరోజుల్లో సమర్పించిన కానుకలను లెక్కించగా రూ.1,12,953 ఆదాయం వచ్చిందని ఆలయ ఈఓ దేవనాథం తెలిపారు. దేవాదాయ శాఖ పరిశీలకులు సురేఖ పర్యవేక్షణలో భక్తులు, అర్చకులు, సిబ్బంది కానుకలను లెక్కించారు.

కేన్సర్‌పై అవగాహన అవసరం

డీబీఆర్ మిల్స్ హెల్త్ సెంటర్ ఉచిత వైద్యశిబిరంలో ఎంపీ డాక్టర్ లక్ష్మణ్



కేన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమంలో డాక్టర్ కె.లక్ష్మణ్, కార్పొరేటర్ జి. రచనశ్రీ

కవాడిగూడ: కేన్సర్ మహమ్మారిపట్ల ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. కేన్సర్‌ను మొదటి దశలోనే గుర్తిస్తే పూర్తిగా తగ్గించవచ్చని, ఇందుకోసం ఆధునిక వైద్యచికిత్సలు దేశంలో అందుబాటులో ఉన్నాయని చెప్పారు. బుధవారం కవాడిగూడ డివిజన్ లోయర్ ట్యాంక్‌బండ్‌లోని డీబీఆర్ మిల్స్ హెల్త్ సెంటర్‌లో లయన్స్ క్లబ్ (ఎంఎన్‌జే కేన్సర్ ఆసుపత్రి) తరంగిణి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో కేన్సర్ స్క్రీనింగ్ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 45 మంది మహిళలు వైద్యపరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ కేన్సర్ మహమ్మారిని ముందుగానే గుర్తించి వైద్యుల సలహా మేరకు మందులు వాడితే పూర్తిగా నయమవుతుందన్నారు. కవాడిగూడ కార్పొరేటర్ రచనశ్రీ మాట్లాడుతూ కేన్సర్ మహమ్మారి పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు లయన్స్ క్లబ్, ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రి, తరంగిణి వంటి ఎన్‌జీవోస్ సంస్థలు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఫ్యామిలీ కౌన్సెలర్ హిప్నో పద్మాకమలాకర్, డీబీఆర్ మిల్స్ హెల్త్ సెంటర్ డాక్టర్ అవంతి, డాక్టర్ నళినితోపాటు పలువురు డాక్టర్లు, బీజేపీ రాష్ట్ర నాయకులు జి.వెంకటేష్, డివిజన్ అధ్యక్షకార్యదర్శులు ఎం.సి.మహేందర్‌బాబు, ఎ.ప్రభాకర్ గంగపుత్ర, హెల్త్ సెంటర్ సిబ్బంది మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అనిల్‌కుమార్‌యాదవ్‌కు ఘన సన్మానం



అనిల్‌కుమార్‌యాదవ్‌ను సత్కరిస్తున్న యాదగిరిగౌడ్

ముషీరాబాద్: అఖిల భారత యువజన కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి, ఇటీవల రాజ్యసభ సభ్యుడిగా నియమితులైన ఎం.అనిల్‌కుమార్ యాదవ్‌ను బుధవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శాలువాతో అభినందించారు. ఈ సందర్భంగా గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బంటారం యాదగిరిగౌడ్ మాట్లాడుతూ ముషీరాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుందని, ఎంపీ నిధులను నియోజవర్గానికి అధికంగా కేటాయించి అభివృద్ధి చేపట్టాలని అన్నారు. కార్యక్రమంలో సీహెచ్ జహంగీర్, అరుణ్‌గౌడ్, అమరానత్‌గౌడ్, శివకుమార్, ఆకుల రమేష్, గోపాల్, టి.వెంకటేష్, బాలరాజ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పీఈటీఏ కేలండర్ ఆవిష్కరణ



కేలండర్ ఆవిష్కరిస్తున్న రాంరెడ్డి, కిషోర్‌కుమార్

ముషీరాబాద్: తెలంగాణ వ్యాయామ, విద్యా, ఉపాధ్యాయ సంఘం(పీఈటీఏ) కేలండర్‌ను సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.రాంరెడ్డి, నగర అధ్యక్షుడు పి.కిషోర్ కుమార్ బుధవారం ముషీరాబాద్ సంఘం కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు క్రీడారంగాలలో రాణించేవిధంగా కృషి చేస్తున్నామని చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో రాణించి రాష్ట్రానికి గుర్తింపు తెచ్చేలా శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి విజయసాగర్, నాయకులు సిద్ధార్థ్, మహ్మద్ రఫీక్, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గంగపుత్రులకు ఫెడరేషన్ ద్వారా రుణాలు



మెట్టు సాయికుమార్‌ను సత్కరిస్తున్న దృశ్యం

చిక్కడపల్లి: రాష్ట్రంలో గంగపుత్రులకు ఫెడరేషన్ ద్వారా రుణాలు అందించడంతోపాటు వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తనవంతు కృషి చేస్తానని తెలంగాణ మత్స్య డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన మెట్టు సాయికుమార్ అన్నారు. తెలంగాణ గంగ తెపోత్సవం ఆధ్వర్యంలో మెట్టు సాయికుమార్‌ను అధ్యక్షుడు మల్కు మహేందర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి పూస నర్సింహా బెస్త, కొప్పు పద్మ, అరుణజ్యోతి, ఉపాధ్యక్షుడు రాజు, కోశాధికారి లింగం, సురేశ్, గుండు జగదీశ్‌బాబు, పూస సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్కు మహేందర్, పూస నర్సింహా బెస్త మాట్లాడుతూ నెక్లెస్‌రోడ్డులో ఉన్న గంగమ్మ గుడిని అభివృద్ధి పరచాలని, గంగమ్మ తెపోత్సవంను రాష్ట్ర పండుగగా ప్రకటించి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

24న ఆరోగ్యంపై అవగాహన శిబిరం

కాచిగూడ: లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ రాయల్, హ్యుమానిటీ ఫౌండేషన్, సన్‌షైన్ కిమ్స్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 24న ఉదయం 10 గంటలకు తార్నాకలోని శ్రీగ్గా కళాకృతి గేటెడ్ కమ్యూనిటీ సెంటర్‌లో ఆరోగ్యంపై ఉచిత అవగాహన శిబిరం నిర్వహిస్తున్నట్లు హ్యుమానిటీ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ కొండా శ్రీనివాస్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా జనరల్ చెకప్, డెంటల్ చెకప్, స్కిన్ టెస్ట్, ఐ టెస్ట్, బీపీ, షుగర్, బీఎంఐ టెస్ట్‌తో పాటు రోగులకు ఉచిత హెల్త్‌కార్డుల పంపిణీ ఉంటుందన్నారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ రాయల్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

ఆస్తిపన్నులో వడ్డీరాయితీని సద్వినియోగం చేసుకోండి



చెక్కును తీసుకుంటున్న డీఎంసీ మారుతీదివాకర్

అంబర్‌పేట్: ఆస్తిపన్నుపై వేసిన వడ్డీలో 90 శాతం రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జీహెచ్ఎంసీ సర్కిల్–16 డీఎంసీ మారుతీ దివాకర్ తెలిపారు. ఈ నెల 31వ తేదీ వరకు 90 శాతం రాయితీకి అవకాశం ఉందని పేర్కొన్నారు. బుధవారం సర్కిల్ కార్యాలయంలో పలువురు చెల్లించిన ఆస్తిపన్నును సిబ్బందితో కలిసి తీసుకున్నారు. ఆస్తిపన్నుపై విధించిన వడ్డీలో 90 శాతం రాయితీ కల్పించడంతో చెల్లింపుదారులు సద్వినియోగం చేసుకుంటున్నారని వెల్లడించారు. ఆస్తిపన్ను చెల్లించి అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు రవీందర్, శివకుమార్, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలకు సముచితస్థానం కల్పించాలి

కాచిగూడ: పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు 50 శాతం సీట్లను ఇవ్వాలని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి ప్రధాన రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. బీసీలను విస్మరిస్తే ఆ పార్టీలకు గుణపాఠం తప్పదని హెచ్చరించారు. కాచిగూడలో జరిగిన జాతీయ బీసీ దళ్ కోర్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 54 శాతం ఉన్న బీసీలను బీజేపీ, బీఆర్ఎస్ ఎన్నికల్లో కేవలం ఓటు బ్యాంకుగా వాడుకున్నాయని అన్నారు. కేంద్రం కూడా బీసీలకు చేసిందేమీ లేదని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ వంటి పార్టీలు బీసీలకు ఎనిమిది చొప్పున ఎంపీ స్థానాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. బీసీలకు టికెట్ల కేటాయింపుపై పార్టీలు తమ వైఖరి స్పష్టం చేయాలన్నారు. నేతలు వెంకటరమణ, మహేంద్ర బాబు, రూబీ, సాయి యాదవ్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

కానరాని కాంగ్రెస్ ‘చేయూత’



ముషీరాబాద్: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వందరోజులు దాటినా చేయూత పథకం ఊసులేదని బీఆర్ఎస్ ముషీరాబాద్ నియోజకవర్గ సీనియర్ నాయకుడు సిరిగిరి శ్యామ్ విమర్శించారు. రాంనగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే చేయూత పథకం ద్వారా వృద్ధులకు, ఒంటరి మహిళలకు నాలుగు వేల రూపాయలు, వికలాంగులకు ఆరు వేల రూపాయల పింఛన్ ఇస్తానని చెప్పారన్నారు. కానీ, అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు కావస్తున్నప్పటికీ ఇంకా అమలుచేయడంలేదని విమర్శించారు.

కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్న లక్ష్మణ్, పూస రాజు

చిక్కడపల్లి: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్ అన్నారు. మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు చేపట్టిన లాభర్థి సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని బుధవారం గాంధీనగర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రధాని మోదీ పేదల పక్షపాతి అని అన్నారు. కార్యక్రమంలో నేతలు ఎ.వినయ్‌కుమార్, రత్నసాయిచంద్, శ్రీకాంత్, సత్తిరెడ్డి, ప్రకాశ్‌యాదవ్, లక్ష్మణయాదవ్, శ్రీనివాస్, దోనేటి సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన పెంచుకోవాలి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: యువత ఎయిడ్స్‌పై అవగాహన పెంచుకొని హెచ్ఐవీ నివారణకు కృషి చేయాలని ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ పినపాటి ప్రసాద్, స్టేట్ యూత్ కోఆర్డినేటర్ ఎస్.రమేశ్ అన్నారు. బుధవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కళాశాలలో ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఎయిడ్స్ రోగిగ్రస్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వారిని చులకనగా చూడకుండా సహాయసహకారాలు అందించాలని సూచించారు. ఉస్మానియా యూనివర్సిటీ, తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ సొసైటీ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్స్, ప్రిన్సిపాల్ శేఖర్, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE ADDL. SENIOR CIVIL JUDGE AT BHONGIR
O.S.NO. 101 OF 2015
BETWEEN:
Akkala Bhaskar and others ...plaintiffs
AND
Akkala Mallaiah and others ....Defendants
NOTICE
1. A. Vinod Kumar S/o. Late Akkala Mallaiah, R/o. H.no.1-7-672, near St.Pious High School Ramnagar, Hyderabad.
2. B. Bhagya Rekha @ B. Mamatha W/o. Bilakanti Ravi Kumar, C/o. P. Eshwaraiah, R/o. H.No.1-7-655/3/1, Shastri Nagar, Ramnagar, Hyderabad.
3. A. Subhadra W/o. Late Akkala Mallaiah, R/o. H.No1-7-672, near St.Pious High School Ramnagar, Hyderabad.
Defendants 15 to 17
Please take notice that the above named plaintiffs filed the above suit for Partition and Separate Possession of suit scheduled properties against the above named defendants 15 to 17 in respect of the suit scheduled property and the above suit is posted to 28-03-2024 for your appearance. In spite of this notice if you the above named defendants 15 to 17 fails to appear before the above said court on 28-03-2024 at 10:30 AM either in person or through an advocate you will be set ex-parte and the Hon'ble Court will be passed appropriate Orders
By order of the court)
Sd/- Ch. Narendra Prasad, P. Sreedhar, Kistaiah, N. Mahender
Advocates Bhongir
Cell No: 8919764796, 9247121003

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912220383